REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

27-1-67 శుక్రవారం

నెల్లూరు
బృందావనంలో
"హొటల్
అన్నపూర్ణ"
మంచి
వసతి గృహము.

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 4

మద్రాసులో
ఎక్కడ దిగుతారు?
విజయలాడ్జిలో
దిగుతాను.
★★★
ప్రొప్రయిటరు
మా మిత్రుడు
కె. లక్ష్మీనారాయణ.





వి. సి. — (రాపూరు) — ఇప్పేపాటి రామిరెడ్డి

★





చెంచురామానాయుడు — (కందుకూరు) — డాక్టరు కోటారెడ్డి

# నెల్లూరుజిల్లా ఎన్నికల చిత్రం

## విశృంఖలంగా కొనసాగిపోతున్న కాంగ్రెస్‌వర్గాల విధ్వంసక కాండ

### జిల్లాలో వివిధ నియోజకవర్గాలలోని వాస్తవ పరిస్థితులు

నెల్లూరుజిల్లాలోని కాంగ్రెస్ అభ్యర్థుల్లో ఎవరు గెలుస్తారు? ఎందరు గెలుస్తారు? అని చెప్పలేని అయోమయ వాతావరణం దట్టంగా అలుముకొని వుంది. కాంగ్రెస్ విద్రోహపుకాండ విశృంఖలంగా సాగిపోతున్నది. ఎలక్షన్ ప్రచారాలు, రాజకీయవాదుల కార్యకలాపాలు పార్టీలకతీతంగావున్నాయి. మొత్తానికి ఒకవిచిత్రమైన పరిస్థితి, అసాధారణమైన పరిస్థితి జిల్లాలో ద్యోతకమవుతున్నది. ఈసమయంలో కాంగ్రెస్ అధ్యక్షులు వస్తున్నారు; పరిస్థితిని స్వయంగా చూడబోతారు. వినబోతారు.





ఆనం సంజీవరెడ్డి — (ఆత్మకూరు) — పెళ్లకూరు రామచంద్రారెడ్డి





బి. సి. కొండయ్య — (కావలి) — బి. సుబ్బులునాయుడు

### కామరాజ్
#### కావలి, నెల్లూరు సభలు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ 31-1-67 తేది సా. 4–30 గంటలకు కావలిలోను, రాత్రి 7-30 గంటలకు నెల్లూరులోను కాంగ్రెస్ ఎన్నికల సభలలో వుపన్యసిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారలు కూడా ఈ సభలలో వుపన్యసిస్తారు.

ఈ వారంలో విశేషం, ఆనాదిగా కాంగ్రెస్‌కు అంకితమైన - మేనకూరివారి కుటుంబం-పార్టీబంధాలను, గ్రామకక్షల అడ్డంకులను త్రెంచుకొని, తొలగించుకొని రంగంలోకి దిగింది. వీరు, వీరి అనుయాయులు అందరూ సమావేశమై, పరిస్థితులన్నింటిని సాకల్యంగా చర్చించుకొని, సమీక్షించుకొని అల్లూరు నియోజకవర్గంలో శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారిని వ్యతి

—కొరవ 6 వ పేజీలో

కాంగ్రెసు విజయమునకు

ఖద్దరు జండాలు

(రాట్నము ముద్రతో) తగ్గింపుధరలు.

ఒక్కొక్క సైజుకు 100 జండాల ఖరీదు.

8 x 12 రూ. 31/- 12 x 18 రూ. 50/-
18 x 27 రూ. 105/- 22 x 33 రూ. 150/-
30 x 45 రూ. 200/-

బ్యానర్లు - బాడ్జిలు - ఖద్దరు పూలమాలలు - పొందూరు ఖద్దరు ధోవతులు - షర్టింగులు - కండువాలూ - శిల్కులువిక్రయించబడును

స్వదేశీ ఖాదీ భాండారు

ట్రంకురోడ్డు—నెల్లూరు

ఎలక్షన్ స్పెషల్

★ ★ ★ ★

ఎన్నికలలో పనిజేసేవారి సౌకర్యార్థమై, వారికి మంచి కాఫీ, టీ, బ్రెడ్, కేక్స్, ఇతర ఫలహారములు లభింపచేయుటకు, మీ అభిమాన హొటలు

పూర్ణా క్యాంటీన్

25-1-67 నుండి 25-2-67 తేదివరకు రాత్రింబవళ్ళు తెరచివుంచబడును.

కావున ప్రజలెల్లరు ఈ సదవకాశమును వినియోగించుకొని ఉత్సాహముతో ఇరవైనాలుగు గంటలు ఎలక్షన్ ప్రచారం గావించి, తమ తమ అభ్యర్థులకు విజయాన్ని చేకూర్చ కోవలసిందిగా కోరుతున్నాము.

పూర్ణా క్యాంటీన్ - ట్రంకురోడ్డు—నెల్లూరు

